ఆదిలాబాద్-మంచిర్యాల

నేటి దినపత్రిక
# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

సోమవారం 26
ఫిబ్రవరి,2024,పేజీలు 8





# అభివృద్ధికి ఆమడ దూరం
# ఈ నియోజక వర్గ కేంద్రం



శితిలావస్థలో ఉన్న తహసీల్దార్ కార్యాలయం

- పేరుకే నియోజకవర్గ కేంద్రం
- శిథిలావస్థలో ప్రభుత్వం భవనాలు
- ప్రభుత్వ కార్యాలయాలు కళాశాలల తరలింంపు
- ప్రభుత్వ కార్యాలయలన్ని అద్దె భవనల్లోనే

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 25,సూర్య మేజర్ న్యూస్**

పాలకుల నిర్లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధికి శాపంగా మారింది. బోథ్ మండలం గత కొన్ని సంవత్సరాలుగా సమస్యలకు కేంద్రంగా మారి,అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచింది.గతమెంతో వైభావంగా ఉన్న నేడు పూర్తి భిన్నంగా పరిస్థితులు మారాయి. కనీస అవసరాలకు కూడా ప్రజలు పక్క మండలాలకు పోవాల్సిన పరిస్థితి. తరువాయి..2లో

## వైభవంగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు ప్రారంభం

**సోన్, ఫిబ్రవరి 25 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కద్దాల్ గ్రామంలో శ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలోని అయ్యప్ప స్వామి ఆలయం నుండి అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ప్రతిష్టించి బాజా భజంత్రీల నడుమ ఊరేగింపు జరిపారు. మహిళలు మంగళ హారతులతో పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఉంటుందని ముదిరాజ్ కులస్తులు తెలిపారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తాం - ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**కడం,ఫిబ్రవరి 25,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.ఆదివారం కడెం మండలంలోని దిల్దార్ నగర్‌లోని లక్ష్మీ నరసింహ స్వామి జాతర, అదే విధంగా ధర్మాజీపేట్ గ్రామంలోని భీమన్న జాతరలో పాల్గొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.లక్ష్మీ నరసింహ స్వామి,భీమన్న ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.త్వరలో రోడ్డు,కరెంటు,నీటి,సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఆలయాల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గాంధారి ఖిల్లా జాతరకు అన్ని సౌకర్యాలు కోసం కృషి చేస్తా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి మండలం బొక్కలగుట్టలోని గాంధారి ఖిల్లా జాతర ప్రజా దర్బార్లో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ గాంధారి మైసమ్మ జాతరను ఆదివాసులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. ఆదివాసుల కోరిన కోరికలు తీర్చే దేవతగా భావిస్తారని అన్నారు. జాతరకు తరలివచ్చే భక్తులకు విద్యుత్, రోడ్లు ,మంచినీటి సౌకర్యం ,భక్తుల సహాయార్థం షెడ్లు నిర్మించడానికి చేస్తానని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ ఆదివాసుల పిల్లల కోసం రెసిడెన్షియల్ కోసం కృషి చేస్తానని తెలిపారు. 5 లక్షల రూపాయలు జాతర కోసం మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. వచ్చే సంవత్సరం జాతర లోపు అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు ఆయన అన్నారు. గాంధారి ఖిల్లా జాతరను అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్యాతన్ పల్లి మున్సిపాలిటీ చైర్పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిలర్లు,ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘంజిల్లా అధ్యక్షులు పెద్ది భార్గవ్, ప్రధాన కార్యదర్శి భైర్నేని లక్ష్మణ్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ దయనేని రమేష్, కమిటీ సభ్యులు రాజశేఖర్, అనిల్ ,గ్రామ పెద్దలు మార్నాక రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి ఆమడ దూరం ఈ నియోజక వర్గ కేంద్రం

- పేరుకే నియోజకవర్గ కేంద్రం
- శిథిలావస్థలో ప్రభుత్వం భవనాలు
- ప్రభుత్వ కార్యాలయాలు కళాశాలల తరలింపు
- ప్రభుత్వ కార్యాలయలన్ని అద్దె భవనల్లోనే



అద్దె భవనంలో గ్రంథాలయం

## పేరుకే నియోజకవర్గ కేంద్రం...

కొత్త మండలాల ఏర్పాటుతో ఇక్కడి ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడింది.బోథ్ పేరుకే నియోజకవర్గ కేంద్రం,కానీ ఇక్కడ కనీస అవసరాలు అయినా విద్య వైద్యం కోసం కూడా జిల్లా కేంద్రానికో లేదో పక్క జిల్లా అయిన నిర్మల్ కు వెళ్లాల్సిన పరిస్థితి.

## అగ్నిమపాక కేంద్రం లేక...

ఇప్పటికీ ఇక్కడ అగ్ని మాపక కేంద్రం లేదు,వేసవి కాలంలో బోథ్ పట్టణ ప్రాంతంలో కానీ చుట్టుపక్కల గ్రామాల్లో లేదా వ్యవసాయ క్షేత్రాల్లో అనుకోకుండా అగ్ని ప్రమాదం జరిగితే కోట్లల్లో నష్టపోతున్నారు. బోథ్ మండలం లోని మారుమూల గ్రామాల నుండి 40 కిలోమీటర్ల దూరంలో గల ఇచ్చోడ నుంచి అగ్నిమాపక యంత్రం రావాలంటే సమయం వృధా అవుతుంది దీనివల్ల పంటలు గ్రామాలు కాలి బూడిద అవుతున్నాయి, ఇలా ప్రతి సంవత్సరం ఈ ప్రాంతంలో కోట్లలో నష్టం జరుగుతుంది. బోథ్ మండల కేంద్రంలోనే అగ్నిమాపక కేంద్రం ఉంటే చుట్టు ప్రక్కల గల 40 గ్రామాలకు మేలు జరుగుతుంది అని ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష.

## వైద్యానికి కష్టమే..

బోథ్ పట్టణం చుట్టు ప్రక్కల ఉన్న గ్రామ ప్రజలతో కలుపుకొని దాదాపు గా 50000 వేల జనాభా కలిగిన ప్రాంతంలో ప్రభుత్వ ఆసుపత్రి ఉన్న, సిబ్బంది కొరత వేదిస్తుంది. ఇప్పుడు ఉన్న సిబ్బందికి మూడింతల అవసరం ఉంది.రక్త పరీక్షలకు అవసరం అయినా ఆధునిక పరికరాలు లేక, ఎక్సరె,స్కానింగ్ పరికరాలు లేక స్థానిక ప్రజలు జిల్లా కేంద్రమైన ఆదిలాబాద్ కో,పక్క జిల్లా అయినా నిర్మల్ కో వెళ్లాల్సిన పరిస్థితిలు ఏర్పడుతున్నాయి.ముఖ్యంగా గర్భిణీ స్త్రీ లకు పరీక్ష ల కోసం జిల్లా కేంద్రానికి వెళ్లడంలో చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుటకైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆస్పత్రిలో సరైన వసతులు కల్పించి సిబ్బందిని పెంచి ఆటు ఆసుపత్రి సిబ్బందికి ఇటు ప్రజలకు ఎంతో మేలు చేసిన వాళ్ళు అవుతారని ఇక్కడి ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

## చదువుకు తిప్పలే...

ఒకప్పుడు చుట్టుపక్కల మండలాలతో సహా దాదాపుగా 6 మండలాల విద్యార్థులు ఇక్కడే ఇంటర్ కాలేజీలో చదివే వారు. పదవ తరగతి, ఇంటర్ చదవడానికి దూర ప్రాంతాల నుంచి బోథ్ కు వచ్చేవారు, అలాంటిది ఇప్పుడు ఇక్కడ పిల్లలు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లేక పై చదువులకు జిల్లా కేంద్రానికో లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ మండలంలో పేద మధ్యతరగతి ప్రజలు ఎక్కువ ఉన్నందున వారి పిల్లల్ని దూర ప్రాంతాలకు వెళ్లి చదివించడంలో తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా ఆడపిల్లల చదువులు ఇంటర్ కె పరిమితమైపోతున్నాయి తర్వాత దూర ప్రాంతాలకు పంపించి వారి పిల్లల్ని చదివించే ఆర్థిక పరిస్థితి లేక ఆడపిల్లలకు చదువులో మధ్య లోనే ఆపించి పెళ్లిళ్లు చేసి పంపించేస్తున్నారు కనీసం ఇక్కడ ఒక ఐటిఐ,పాలిటెక్నిక్,ఒకేషనల్ కోర్సులకు సంబందించిన కాలేజీలైన ఉంటే బాగుంటుందని పిల్లలకు కనీసం వృత్తి నైపుణ్య, ఉపాధి దొరుకుతుందని ఇక్కడి ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

## అన్ని అద్దె భవనాలే...

నియోజకవర్గ కేంద్రమైన బోథ్ మండలంలో దాదాపుగా చాలావరకు ప్రభుత్వ భవనాలన్నీ అద్దభవన్లోనే కొనసాగడం ఆశ్చర్యకరం . ప్రభుత్వ భవనాలు శిథిలావస్థకు చేరుకునే వరకు ప్రభుత్వాలు పాలకులు ఏం చేస్తున్నట్టు శిథిలావస్థకు చేరిన భవనాలను ఎందుకు పునర్ నిర్మించడం లేదో అని బహిరంగగానే చర్చించుకుంటున్నారు. తహసీల్దారి గారి ఆఫీసు శిథిలావస్థకు చేరుకుంది,ఉప కోశాధికారి భవనము అద్దె భవనంలోనె కొనసాగుతుంది గ్రంథాలయము,పోస్ట్ ఆఫీస్ కుడా అద్దె భవనంలోనే పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఆఫీసు అద్దె భవనంలోనే. విద్యుత్తు ఎ.ఇ కార్యాలయం కూడా అద్దె భవనంలోనే కొనసాగుతోంది. రోడ్లు భవనాల శాఖ, నీటి పారుదల శాఖ డివిజన్ కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు తరలించడం జరిగింది. ఈ మధ్యలోనే ఐ.సి.డి.ఎస్. కార్యాలయం కూడా అద్దె భవనంలోకి మారింది. రిజిస్ట్రేషన్ ఆఫీస్ కట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు నూతన భవనంలో సేవలు ప్రారంభం కాకపోవడం ప్రజల్ని ఆశ్చర్యపరుస్తుంది.

ఉన్న ప్రభుత్వ భవనాలు శిథిలావస్థకు చేరిన ఇక్కడికి మంజూరైన కళాశాలలను ప్రభుత్వాసులను ప్రభుత్వ కార్యాలయాలను కూడా ఇతర ప్రాంతాలకు తరలించడంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాంత ప్రజలు ఇక్కడి నుంచి వేరే ప్రాంతాలకు వలస పోవడం మొదలయ్యాయి.ఇక్కడి ప్రజల్లో పాలకుల పట్ల అప నమ్మకం ఏర్పడుతుంది.మళ్ళీ ఈ ప్రాంతన్ని అభివృద్ధి చేసి ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం కలిగించాల్సిన బాధ్యత పాలకులదే.

ఇంత జరుగుతున్నా పాలకులు వ్యవహారిస్తున్న తీరు చిత్రంగా ఉందని పాలకుల నిర్లక్ష్యం ఇక్కడ ప్రాంత ప్రజలకు శాపంగా మారిందని ప్రజలు బహిరంగంగానే తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు ఈ ప్రాంతం అభివృద్ధి పైన దృష్టి పెట్టి ఇతర ప్రాంతాలతో సమానంగా ఇక్కడ కూడా ప్రజలకు విద్యా, వైద్య, రోడ్డు రవాణా వసతులు కల్పించాలని ఇక్కడి ప్రజలు ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు. ఈ ప్రాంతం నుంచి తరలించిన ప్రభుత్వ కార్యాలయాలను తిరిగి ఇక్కడే ఏర్పాటు చేసి పక్క భవనాలను నిర్మించాలని,అలాగే ఇక్కడి నుంచి వేరే ప్రాంతాల్లో ఉన్న కళాశాలలను తిరిగి ఇదే ప్రాంతంలో నిర్మించాలని ప్రజలకు విద్య వైద్యానికి సంబంధించిన అన్ని రకాలైన సౌకర్యాలు అభివృద్ధి చేయాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.



మూతపడ్డ ఐ.సి.డి.ఎస్ కార్యాలయం

# బీఎస్పీ ఆధ్వర్యంలో రాస్తా రోకో

.... మహనీయుల విగ్రహాల ధ్వంసం దుండగులను శిక్షించాలని డిమాండ్



రాస్తా రోకో చేస్తున్న బిఎస్పీ నాయకులు

**కాగజ్ నగర్,25 ఫిబ్రవరి, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలోని బోరంపల్లి గ్రామంలో మహనీయులు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేల విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ మండలం వంజీరి చెక్ పోస్టు ప్రధాన రోడ్డుపై రాస్తా రోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. బి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి సిడాం గణపతి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు పెద్ద ఎత్తున రాస్తారోకో లో పాల్గొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి సిడాం గణపతి, జిల్లా అధ్యక్షుడు లెండుగురె శ్యామ్ రావులు మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేసిన దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు నక్క మనోహర్, షబ్బీర్ హుస్సేన్, పోచం, సిద్ధం శ్రీనివాస్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద భక్తుల పూజలు



**నేరడిగొండ,ఫిబ్రవరి 25,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయం వద్ద భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు పూజలు చేశారు.

## ఘనంగా భీమన్న దేవుడు పండుగ

**నేరడిగొండ,ఫిబ్రవరి 25,సూర్య మేజర్ న్యూస్**

నేరడిగొండ మండల కేంద్రం లో ఘనంగా భీమన్న దేవుడు పండుగ పిల్లన గ్రోవిలు తప్పేట్ల తో భక్తి శ్రద్దలతో నిర్వహించడం జరిగింది ప్రతి సంవత్సరం జరుపుకునే ఈ పండుగకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు చెలించుకున్నారు.



# బీడీ వర్కర్స్ యూనియన్ స్వర్ణోత్సవ ముగింపు సభను జయప్రదం చేయండి

**ఖానాపూర్,ఫిబ్రవరి25,సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ విశ్రాంతి భవనంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సునారికారి రాజేష్ ఏర్పాటు చేసి, మాట్లడుతు ఈ నెల 27వ తేది న భైంసా పట్టణంలో కెఎస్‌గార్డెన్‌లో




ముగింపు సభ ఉంటుందని వారన్నారు. 1972 డిసెంబర్ 10న ఏర్పడినటువంటి బీడీ వర్కర్స్ యూనియన్ బీడీ ప్యాకర్ల నెలసరి వేతన ఉద్యోగస్తులు కార్మికుల కొరకు అనేక పోరాటాలు చేసి తెలంగాణలో ఉన్న లక్షలాది మంది బీడీ కార్మికుల అభిమానాన్ని చూరగొన్నది వారన్నారు. బీడీ కార్మికుల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేసి కార్మికుల కొరకు పిఎఫ్, గ్రాట్యూటి బోనసు, ఈఎస్ఐ,కరువు భత్యం తోపాటుకూలి వేతనల కొరకు అనేక పోరాటాలుచేసి సాధించింది అన్నారు.అంతేకాకుండా బాల కార్మికులకు చట్టానికి వ్యతిరేకంగా మినీ సిగరెట్ల వ్యతిరేకంగా డేంజర్ బొమ్మ గుర్తుకు వ్యతిరేకంగాఅనేక పోరాటాలు చేసిన చరిత్ర మా యూనియన్ కు వుందని అన్నారు.గత ప్రభుత్వం బీడీ కార్మికులకు ఇస్తానన్న జీవన భృతి ఇవ్వకపోవడం వల్ల మా యూనియన్ వేలాది మందితో పోరాటాలు చేసి జీవనభృతి సాధించిందన్నారు. బీడీ పారిశ్రమపై తెలంగాణలో ఏడు లక్షల మంది భారతదేశ వ్యాప్తంగా 60లక్షల మంది తంబాకు పండించే రైతులు 40 లక్షల మంది తుని కాకు తెంపే కార్మికులు 50 లక్షలు మంది ఇతరాత్ర పనిచేసే వారు 20 లక్షల మంది మొత్తం కోటి 70 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న బీడి పరిశ్రమను కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు చేయూత ఇవ్వాల్సిన బాధ్యతను మర్చిపోయి పోగాకు వల్ల ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్న సాకుతో బీడి పరిశ్రమ పూర్తి నిర్వీర్యం చేయటానికి కోప్టా చట్టాన్ని పార్లమెంట్లో బిల్లు రూపంలో వుంది.ఇది గనక అమాలయితే బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న కోటి 70 లక్షల మంది కార్మికుల బతుకులు ఆగమ్య గోచరం గా మారే ప్రమాదం ఏర్పడుతుందని ఆరోపించారు.నరేంద్ర మోడీ తాను అధికారంలోకి వచ్చే ముందు నేను ఛాయవాలను కింది స్థాయిని వచ్చానని భారత దేశంలో ఫ్యాక్టరీలు పరిశ్రమలు పెట్టి ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్న మాటలు నీటి మూటలు అయ్యాయాన్ని ఆరోపించారు. బీడీ కార్మికులకు ప్రత్యామ్నాయ. ఉపాధి అవకాశాలు చూపెట్టాలి లేదా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లుఆంక్షలు లేని జీవన భృతి నెలకు పదివేల రూపాయల ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. అంతేకాకుండా బీడీ పరిశ్రమపై జీఎస్టీని 28% విధించి బీడీ పరిశ్రమ మోయలేనంత నడ్డి విరిచిందని ఇప్పటికే పరిశ్రమంలో సరిగా పని లేక పని దినాలు లేక కార్మికులు అల్లాడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమ పై విధించిన జీఎస్టీని ఎత్తివేయాలని బీడీ పరిశ్రమ నుండి కోట్ప చట్టాన్ని మినహాయించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రాజీనామా చేసిన కార్మికులకు ప్రతినెల పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీడీ పరిశ్రమంలో హక్కులు బీడీ పరిశ్రమ రక్షణకు పోరాటం తప్ప వేరే మార్గం లేదని ఇటువంటి తరుణంలో మా లితెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు సర్వోత్సవ సంవత్సర ముగింపు సభ ఈనెల 27వ తేదీన బైంసా పట్టణంలో గల కే ఎస్ గార్డెన్ లో ఉంటుందని దీనికి ముఖ్యవక్తాలుగా ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ జాతీయ ఉపాధ్యక్షులు బి.ప్రదీప్ ప్రొపెసర్ సూరేపల్లి సుజాత శత వాహన యూనివర్సిటీ కరీంనగర్‌లి గార్లు హాజరు అవుచున్నారని తెలిపారు. బీడీ కార్మికులు పేద్ద ఎత్తున పాల్గొని ముగింపు సభ విజయవంతం చెయ్యాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశం లో లితెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం లింగన్న, జిల్లా నాయకులు చిన్న రాజన్న, నాయకులు మాలావత్ జేవింద్,గూట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వేదం విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి డాక్టరేట్ ప్రధానం




**భైంసా,ఫిబ్రవరి 25,సూర్య మేజర్ న్యూస్**

బైంసా పట్టణానికి చెందిన వేదం విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చర్ యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. విద్యారంగం,సామాజిక సేవ,యునైటెడ్ నేషన్స్ ఎకడమిక్ ఇంపాక్ట్ కార్యక్రమంలో అతని భాగస్వామ్యానికి గుర్తింపుగా ఈ అవార్డు ప్రధానం చేసింది.బెంగళూరులోని హిల్స్ హెూటల్లో వైన్స్ ఛాన్సర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయనను తోటి మిత్రులు,పాఠశాల తల్లిదండ్రులు,విద్యార్థులు శ్రీనివాస్ రెడ్డిని అభినందించారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎంపీ సోయం బాపురావ్

**సిరికొండ ఫిబ్రవరి 25 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రంలో ఆదివారం ఎన్ఆర్ ఈజీఎస్ నిధుల నుండి 8 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీ సోయం బాపురావ్ మాట్లాడుతూ బిజెపి హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు అభివృద్ధి సంక్షేమ బిజెపి ప్రభుత్వం తోనే సాధ్యం అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బోయిన అమోల్, బాలాజీ, అశోక్, మానిక్ రావ్, రమేష్, గంగాధర్, ప్రహ్లాద్, యాదవ్ రావ్, ఎంపిడిఓ బాల గంగాధర్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శిశు మందిర్ పాఠశాలలో నిరంతర ప్రశిక్షణ మాస వర్గ

**భైంసా,ఫిబ్రవరి 25,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం పులే నగర్ పాఠశాలలో విభాగ్ స్థాయి నిరంతర ప్రశిక్షణ మాసవర్గ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్,నిర్మల్ జిల్లాల శ్రీ సరస్వతీ శిశు మందిరాల ప్రధానాచార్యులు,ఆచార్యులు పాల్గొన్నారు.ఈ వర్గాలో పాఠశాల ఆచార్యులకు సంస్థాగతంగా అవగాహన కల్పించారు.అలాగే బోధనలో పాటించవలసిన విద్యా ప్రమాణాలు,విద్యార్థులలో పెంపొందించాల్సిన విద్యా సామర్థ్యాలు, ప్రశ్నల స్వభావం, ప్రశ్న పత్రం తయారు,కమ్యూనికేటివ్ ఇంగ్లీష్ మొదలగు అంశాలపై చర్చించి అవగాహన కల్పించడం జరిగింది.అంతేకాకుండా అర్చన అభ్యాసాలు, శారీరక్,యోగ,కళాత్మక రంగామంచ్ అంశాలను అభ్యసించారు.ఈ ప్రశిక్షణ వర్గలో ఆదిలాబాద్ విభాగ్ కార్యదర్శి కట్టా నాగచారి,జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి కిషన్,జిల్లా కార్యదర్శి షోలాపూర్ రాజేశ్వర్,జిల్లా కోశాధికారి ధర్మపురి సుదర్శన్,రిసోర్స్ పర్సన్స్ గంగుల చిన్నన్న,మాలేగాం వనిత,ప్రధానాచార్యులు నామాల భోజన్న,సారథి రాజు,సంజీవ్,ఇంగ్లీష్ మీడియం అకాడమిక్ ఇంచార్జ్ సట్లపోతన్న,ఆచార్యులు పాల్గొన్నారు.







# ఘనంగా అక్కకొండ జాతర - రథోత్సవం - మొక్కులు తీర్చుకున్నా భక్తులు

కడెం,ఫిబ్రవరి 25,సూర్య మేజర్ న్యూస్

అక్కకొండ శ్రీలక్ష్మీనృసింహ స్వామి వార్షికోత్సవాల్లో భాగంగా ఆదివారం తెల్లవారుజామున ( పౌర్ణిమ ) రథోత్సవం అత్యంత శోభాయమానంగా జరిగాయి. ఉదయం పూట నుండి మధ్యాహ్నం వరకు భక్తులకు స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం కావడంతో చాలా మంది భక్తులు మెట్ల నుండి పై వరకూ కొబ్బరి కాయలు, దీపాలతో పూజలు చేశారు. అనంతరం వచ్చిన భక్తులు వారి కుటుంబ సభ్యులతో కలిసి గోదావరి లో స్నానం చేసి వంట చేసుకుని భోజన అనంతరం, సరదాగా గడిపి తిరుగు ప్రయాణం చేశారు.

### జాతర విజయవంతం

### - ఆలయ కమిటీ చైర్మన్ రాజా రమేష్ గౌడ్



ఆలయ అర్చకులు,కమిటీ సభ్యుల,భక్తుల సమష్టి కృషితో అక్కకొండ స్వామి ఉత్సవం ఆనంద భరితమైనది అని అన్నారు. రథహోమం ,అష్టబలి అనంతరం గోవింద నామస్మరణతో లక్ష్మీసమేతుడైన నారసింహుడు అందంగా అలంకరించిన రథంపైకి చేరుకున్నారు అని అన్నారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయంగా రథం ముందుకు సాగింది అని, అర్చక స్వామి బృందం వేద ,దివ్య ప్రబంధ పారాయణం చేయగా మంగళవాయిద్యాలు భక్తుల కోలాహలంతో కొండ పులకరించింది అని అన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన భక్తబృందానికి, ఆలయకమిటీ సభ్యులకు, కార్యకర్తలకు ప్రత్యేకంగా అధికారులకు ,వైద్య ,పోలీసు సిబ్బందికి, పత్రికా సోదరులకు ఆలయ కమిటీ పక్షాన పేరు పేరున కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను అని అన్నారు. వారి వెంట అలయ కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘంని ఏర్పాటు చెయ్యడం హర్షనీయంటి-టి.ఎన్.జీ.ఓ జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి

మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్:

ఉద్యోగుల విభజనలో ఏర్పడిన సమస్యలను అధ్యయనం చేసి,పరిష్కారాలను సిఫార్సు చెయ్యడం కోసం జిఓ.నం.292 ద్వారా మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చెయ్యడాన్ని టి.ఎన్.జీ.ఓ మంచిర్యాల జిల్లా శాఖ తరపున స్వాగతిస్తున్నామని జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి తెలిపారు.శ్రీహరి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 అమలులో భాగంగా ఉద్యోగుల శాశ్వత కేటాయింపు కోసం గత ప్రభుత్వం జీవో నెంబర్ 317 ద్వారా, అసోసియేషన్ని సంప్రదించకుండా ఏకపక్షంగా మార్గదర్శకాలు విడుదల చెయ్యడం జరిగింది,ఈ కారణంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని క్యాడర్లో జూనియర్ అయినందుకు స్వంత జిల్లాలని వదిలి ఇతర జిల్లాలకు కేటాయించబడ్డారు అన్నారు. పూర్వపు సర్వీసుని వదులుకొని అంతర జిల్లా బదిలీ ద్వారా వచ్చిన భార్యాభర్తలకి కూడా తిరిగి వేరుచేయబడ్డారు.పూర్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో జీవో 610 ని అమలు చేయాలని కోరిన ఏకైక సంఘం టి.ఎన్.జీ.ఓ అని, నిభందనల ప్రకారం భార్య,భర్తలని ఒకే జిల్లాకు బదిలీ చెయ్యవలసి ఉండగా,కొన్ని జిల్లాల్లో బ్లాక్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.కొన్ని శాఖలలో ఇప్పటికీ 317జీవో అమలు కావడం లేదని అన్నారు.ఈ మంత్రివర్గ ఉప సంఘంతో అయినా ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయని ఆశ భావం వ్యక్తం చేశారు.



# కోసు పటేల్ గూడాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సిరికొండ ఫిబ్రవరి 25 సూర్య మేజర్ న్యూస్

సిరికొండ మండలంలోని సుంకిడి గ్రామపంచాయతీ పరిధిలోని కోసు పటేల్ గూడాలో 4. లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు బోథ్ నియోజకవర్గం ఇన్చార్జి ఆడే గజేందర్ అధ్వర్యంలో గతం వారము రోజులు కింద భూమి పూజ చేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ ఎంపిటిసి మాధవ్ పటేల్ గ్రామ పటేల్ గ్రామ పెద్దలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ కుమరం రావుజీ దేవరి, కుమరం జంగుబాపు, మహాజన్, కోరేగ వాగు కార్బారి, కుమరం కోసెరావ్ ,కుమరం యాదవ్ రావ్, పెందుర్ సూర్య బాన్ తదితరులు పాల్గొన్నారు.



### నేడు కుమరం వంశీయుల

# పెద్ద దేవుడు సమావేశం



సిరికొండ ఫిబ్రవరి 21 సూర్య మేజర్ న్యూస్

నేడు కుమరం వంశీయుల పెద్ద దేవుడు సమావేశం సిరికొండ మండలంలోని కోసు పటేల్ గూడ లో కుమరం వంశీయుల సమావేశం నిర్వహించినట్లు కుమరం భీంరావ్ కటోడ ఆదివారం తెలిపారు .ఈ సమావేశంలో సిరికొండ మండలంతో పాటు వివిధ మండల నుంచి కుమరం వంశీయుల పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

## మస్జీద్‌లు , ఖబ్రస్తాన్ ను సందర్శించిన నాయకులు

ఖానాపూర్,ఫిబ్రవరి25, సూర్య మేజర్ న్యూస్:

షబ్ ఏ బరాత్ జాగారం సందర్భంగా ఖానాపూర్‌లోని అన్ని మస్జీద్‌లు మరియు ఖబ్రస్తాన్లను



సందర్శించి ,పారిశుద్య పనులను ఖానాపూర్ పట్టణ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రజూర సత్యం పర్య వేక్షించారు. ఈ సందర్భంగా ఆదివారం రోజున రాత్రి పూట ముస్లిం సోదరులకు అత్యంత పవిత్ర రాత్రిగా ప్రార్థనలు స్వీకరించబడే రాత్రి కాబట్టి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు షబ్బీర్ పాషా,పరిమి సురేష్,సలీం ఖాన్,మొహమ్మద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రివ్యూ సమావేశం

నేరడిగొండ ,ఫిబ్రవరి 25,సూర్య మేజర్ న్యూస్

పార్టీ బలోపేతం కోసం ప్రతీ ఒక్కరూ శాయశక్తులా కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానందం అన్నారు. ఆదివారం నేరడిగొండ మండల కేంద్రంలోని బీజేపీ మండల పార్టీ కార్యాలయంలో రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పోలింగ్ బూత్ కమిటీలను బలపర్చాల్సిన బాధ్యత మన అందరి పై ఉందన్నారు. ఎవరైనా పార్టీ వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే ఎంతటి వారైనా సహించేది లేదని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అదిలాబాద్ ఎంపీను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చల అధ్యక్షులు,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సాహిత్య సామ్రాట్ అన్నభావు సాఠే అడుగుజాడల్లో నడుద్దాం

- ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

- ఉమ్రీ (కె)లో అన్నాభావు సాఠే విగ్రహావిష్కరణ



**ముధోల్, ఫిబ్రవరి25,సూర్య, మేజర్ న్యూస్**

వెనుకబడిన దళిత జాతి వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కష్టపడ్డ వ్యక్తి అన్నభావు సాఠే అని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఆదివారం తానూర్ మండలంలోని ఉమ్రి (కె) గ్రామంలో సామాజిక సంఘ సంస్కర్త, జానపద కవి కవి, రచయిత అన్న భావు సాఠే విగ్రహాన్ని అన్న భావు సాఠే మనుమడు సచిన్ భావు సాఠేతో కలిసి ఆవిష్కరించారు. ముందుగా గ్రామంలోని ఛత్రపతి శివాజీ మహరాజ్, గౌతమ బుద్ధుని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుల చిత్రపటాలకు పూజలు నిర్వహించి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.. అన్న భావు సాఠే దళిత జాతిలో చైతన్యం తీసుకురావడం కోసం అహర్నిశలు కష్టపడి




ఎన్నో రచనలు, కవితలు, రాసి సమాజంలో చైతన్యం తీసుకురావడంలో ముఖ్య భూమిక పోషించారని అన్నారు. వెనుక బడిన వర్గాల్లో నిరక్షరాస్యత, నిస్పృహలతో అంటరాని తనాన్ని పారద్రోలిన మహానియుడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహరాజ్, రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబెడ్కర్ సేవలను గుర్తు చేశారు. మహానియులందరు నవ సమాజ నిర్మాణానికి కృషి చేశారని అన్నారు. ప్రతి ఒక్కరూ మహనీయుల అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆర్డీఓ గోనె గజ్జన్న, బీజేపీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎన్నారై భోస్లే బాజీరావు, మాజీ ఎఎంసి డైరెక్టర్ చీలింకర్ గంగాధర్, సీనియర్ నాయకుడు శివాజీ పటేల్, పెంటవార్ దశరథ్, గాడెకర్ రమేష్, గణపతి, గోడపూర్ గణపతి, మాజీ సర్పంచ్ రాందాస్ పటేల్, వాగ్మారే సంజయ్, అన్నభావు సాఠే గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ముజ్జి మల్లన్న రథయాత్ర

**నిర్మల్ ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మండలంలోని ముజ్జి గ్రామంలో మల్లన్న జాతర ఘనంగా కొనసాగుతోంది. మొదటి రోజు సల్ల కుండలతో భక్తులు అత్యధిక సంఖ్యలో ఆలయాన్ని దర్శించుకున్నారు.రెండో రోజు రథయాత్రతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పోలీసు బలగాల మధ్య ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రథయాత్ర నిర్వహించారు. జిల్లాలోని నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు చేరుకొని దర్శించుకున్నారు.



## ఇటీవల చనిపోయిన చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సాయం




**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్:**

అనారోగ్యం కారణంగా ఇటీవల మృతి చెందిన మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం సంఘం మల్లయ్య పల్లికి చెందిన నాంపల్లి వేణు కుటుంబ సభ్యులకు ఆయన పదో తరగతి వరకు చదివిన పాఠశాల శ్రీ శారదా శిశు మందిర్ శ్రీరాంపూర్ కు చెందిన 2000-01 బ్యాచ్ స్నేహితులు అందరూ కలిసి పోగు చేసిన సుమారు 58,000/- రూపాయల చెక్కును ఈ రోజు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల స్నేహితులు కళ్యాణం రవి, తాజుద్దీన్, నైతం విజయ్,రఫీక్ ఖాన్, గోపు సురేందర్, గుండ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సాప పండరికి ఘనంగా సన్మానం



**కుబీర్,ఫిబ్రవరి 25,సూర్య మేజర్ న్యూస్**

కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు పట్టణ మేజస్టిక్ ఏరియాలో జరుగుతున్న సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సమావేశానికి కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సాప పండరి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డా.కొప్పుల విజయ్ కుమార్ సాప పండరి చేస్తున్న సేవలకు గుర్తించి,మెచ్చుకొని శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పండరిని అందరు ఆదర్శంగా తీసుకావాలని,యువత ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.అదేవిధంగా సౌత్ ఇండియా చైర్మన్ డా.హన్మగౌడ్ మాట్లాడుతూ పండరి సేవలు గొప్పగా ఉన్నాయని,పట్టు వదలని విక్రమార్కుడిలా సమాజం కోసం సేవ చేయడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు.

## బాగులవాడ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**నిర్మల్ ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని బాగులవాడ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అల్లం భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా కొక్కుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా గుద్దేటి అరవింద్,కోశాధికారిగా పెంటు రవి, ఉప కోశాధికారిగా అయిట్ల జగదీష్, ఉపాధ్యక్షులుగా లక్ష్మీనర్సయ్య, తిరుమలేష్,ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా మూట గణేష్, చిలుకదశరథ్, సాంస్కృతిక కార్యదర్శిగా అయిట్ల ప్రవీణ్ ఎన్నికయ్యారు.



## ఇల్లు దగ్ధమైన బాధితులకు బిజెపి జిల్లా నాయకులు దుర్గం అశోక్ ఆర్థిక చేయూత



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ మల్లికార్జున నగర్‌లో నివాసముంటున్న గుడిసె కొమురయ్య ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోవడం అందరికి తెలిసిన విషయమే ఆదివారం వారి కుటుంబాన్ని బిజెపి జిల్లా నాయకులు దుర్గం అశోక్, పట్టణ బిజెపి అధ్యక్షులు వేముల అశోక్, బిజెపి చెన్నూర్ అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్ వారి కుటుంబాన్ని కలిసి వివరాలు తెలుసుకొని వారి కుటుంబాన్ని సానుభూతి తెలియేశారు, బిజెపి తరపున 5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వైద్య శ్రీనివాస్, కుమ్మరి రామ, కిషోర్, బద్రి, సతీష్, షాటాపూరి శివ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా మహంత్ అర్జున్





**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా పట్టణానికి చెందిన మహంత్ అర్జున్ కుమార్ నియమితులయ్యారు. ఆదివారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర విభజన అధ్యక్షుడు శివసేన రెడ్డి చేతుల మీదుగా అర్జున్‌కు నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ 2008 నుండి కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పాల్గొంటున్న తరుణంలో తనను పార్టీ గుర్తించి 2012 లో యూత్ కాంగ్రెస్ కు చెన్నూర్ బూతు మెంబర్ గా ఎన్నికయ్యనని, 2013-15 వరకు మంచిర్యాల జిల్లా ఎన్ ఎస్ యు ఐ కార్యదర్శిగా పనిచేశానని, 2016 నుండి ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గా సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి నేడు తనకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో రాష్ట్రంలో యువజన కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేసి, రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే దిశగా, కేంద్రంలో సైతం కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. యువతని ప్రోత్సాహించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, యువత రాజకీయాల్లో చేరి సమాజ శ్రేయానికి తోడ్పడాలని పిలుపు నిచ్చారు.

## మాసాని కృష్ణమూర్తి కుమారుని పుట్టినరోజుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న నాతరి స్వామి

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 25 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండలంలోని సురభి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో బోయపల్లి వాస్తవ్యులు మాసాడి కృష్ణమూర్తి & సురేఖ కుమారుడి మొదటి బర్త్ డే వేడుక హాజరైన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామ్ చందర్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, తాండూర్ మండల అధ్యక్షులు ఎండి. ఇసా , కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు దావా రమేష్ , సతీష్ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## దేగాం గ్రామంలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



**భైంసా, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్**

క్రీడలతోనే యువతలో ఐక్యత భావం పెంపొందుతుందని భైంసా ఎంపీపీ రజాక్, బిజెపి నియోజకవర్గ నాయకులు శివాజీ పటేల్ అన్నారు. భైంసా మండలంలోని దేగాం గ్రామంలో అనసూయ పవర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు హాజరై వారు మాట్లాడారు. యువత అన్ని రంగాల్లో రాణించాలన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే రామారావు పటేల్ ఆధ్వర్యంలో టోర్నమెంట్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. విజేతగా నిలిచిన జట్టుకు ఎమ్మెల్యే తరపున 30 వేల రూపాయల నగదును ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. అదేవిధంగా రన్నర్ ఆఫ్ గా నిలిచిన జట్టుకు 15000 రూపాయలను అందజేశారు. విజేతగా భైంసాకు చెందిన మిలన్ జట్టు గెలుపొందగా, రన్నారఫ్ గా దేగాం జట్టు నిలిచింది. ఈ కార్యక్రమంలో బాసర మండల నాయకులు విశ్వనాథ్ పటేల్, భైంసా మండల నాయకులు సుభాష్ పటేల్, చందర్ పటేల్, చంద్రకాంత్ పటేల్, ఎమ్మార్పీఎస్ నాయకులు నందకుమార్, తుకారం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### - ఏఐఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా సమితి కన్వీనర్ కైలాష్

**నిర్మల్ ఫిబ్రవరి 25 సూర్య మేజర్ న్యూస్**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా సమితి కన్వీనర్ కైలాష్ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక నిర్మల్ జిల్లా లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ఈనెల 28 వ తేదీ నుండి మార్చ్ 19 వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్ పరీక్షలలో మొదటి, రెండవ సంవత్సరాలకు సంబంధించి సుమారు వేలాదిమంది విద్యార్థులు హాజరవుతున్నారని, పరీక్ష కేంద్రాలలో మాస్ కాపీయింగ్ జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు . పరీక్షా కేంద్రంల వద్ద సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ను ఏర్పాటు చేయాలి అన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆర్.టి.సి బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఒక్కొక్క పరీక్ష కేంద్రము వద్ద ఏ ఎన్ ఎం లను మరియు పరీక్ష హాల్ ,వద్ద మంచినీటి సౌకర్యం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మరియు మరుగుదొడ్లు మూత్రశాలలు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జె పి స్టాలిన్, ప్రవీణ్, రోహిత్ పాల్గొన్నారు.




## అన్నభావు సాటె విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**తానూర్, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలం ఉమ్రీ(కె) గ్రామంలో సాహిత్య సామ్రాట్ లోక్ శాహిర్ డా. అన్నభావు సాటె విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా ముధోల్ శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్, అన్నభావు సాటె మనువడు సచిన్ భావు సాటే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నభావు సాటె బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, సమాజంలో వెనుకబడిన వర్గాలలో నిరక్షరాస్యత, వారి పట్ల సమాజంలో ఉన్న నిస్పృహత, అంటరానితనాన్ని పారద్రోలిన మహనీయుడు అని కొనియాడారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ వారి స్ఫూర్తిని మన నిజ జీవితంలో అలవర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, సీనియర్ నాయకులు శివాజీ పటేల్, బీజేపీ నేతలు, నాయకులు, కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ సభ్యులు, విగ్రహ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మెన్ గా శ్రీనివాస్ రెడ్డి నియామకం పట్ల హర్షం

**- టి యు బ్ల్యూ జే (ఐ జే యు) నిర్మల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్ ,వెంకగారి భూమయ్య**




**నిర్మల్ ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మెన్‌గా కే.శ్రీనివాస్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల టీయూడబ్లూజే ఐజెయు నిర్మల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి కొండూరు రవీందర్,వెంక గారి భూమయ్య హర్షం వ్యక్తం చేశారు. సుమారు 5 దశాబ్ధాలుగా జర్నలిస్టు వృత్తిలో నీతి నిజాయితీ లకు కట్టుబడి జర్నలిస్టుల సంక్షేమం కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్నా రని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదటిసారిగా ప్రెస్ అకాడమీ చైర్మన్గా చేసిన అనుభవం, ఈ పదవి అనేది ఆయనకున్న సుదీర్ఘ అనుభవావానికి దక్కిన గౌరవంగా భావించాలని అన్నారు. గత పదేళ్లుగా అన్యాయానికి గురవుతున్న జర్నలిస్టులకు శ్రీనివాస్ రెడ్డి హయాం లో తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**- మాజీ ఉప సర్పంచ్ మడవి శేష్ నారాయణ**



**ఇంద్రవెల్లి, ఫిబ్రవరి25, సూర్య మేజర్ న్యూస్.**

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని డోంగర్ గావ్ మాజీ ఉపసర్పంచ్ మడవి శేష్ నారాయణ అన్నారు. ఆదివారం ఇంద్రవెల్లి మండలంలోని డోంగర్ గావ్ గ్రామంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు సిసి రోడ్డు, డ్రైనేజ్ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజల ప్రభుత్వం ఏర్పడిందన్నారు.త్వరలో 200యూనిట్లలతో పాటు 500రూపాయలకె గ్యాస్ అందించనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ బాదు,మడవి లచ్చు పటేల్,ఆర్క సేడ్మరావ్, పెందూర్ రాము, కోవ రమేష్, పెందూర్ దేవురావ్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కరించే దిశగా ఐఎన్టియుసి ఎప్పుడూ కృషి చేస్తుంది

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్:**

ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కని కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యే, ఎం ఎల్ సి లను ఐఎన్టియుసి నాయకులు అను నిత్యం కలుస్తూ సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగిందని శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీరాంపూర్ ఏరియా ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ లో ఎమ్మెల్యేలు ప్రస్తావించిన కార్మికుల సమస్యలపై ఉప ముఖ్యమంత్రి ఈ నెల 21వ తేదీన సింగరేణి సీఎండీ, డైరెక్టర్లతో సమావేశం నిర్వహించి సంవత్సరానికి వెయి మందిని కారుణ్య నియామకాల ద్వార ఉద్యోగాలు ఇవ్వాలని, డైరెక్ట్ నియామకాల ద్వార ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారని, కార్మికులకు ఎలాంటి ప్రీమియం చెలించకుండా కోటి రూపాయలు ప్రభుత్వ బ్యాంకుల కుటుంబ సభ్యులకు చెలించే విధంగా అగ్రిమంట్ చేసుకోవాలని, డిపెండింగ్ అభ్యర్థుల వయసు 35 సంవత్సరాలనుంచి 40 కి పెంచాలిని ఆదేశించారని తెలిపారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కి మంత్రి పదవి ఇవ్వాలని శ్రీరాంపూర్ బ్రాంచి ఐఎన్టీయూసి ఏకగ్రీవ తీర్మానం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గరిగే స్వామి,తిరుపతి రాజు, కళావేణి శ్యామ్,తిరుపతి రెడ్డి, వెంకట్ స్వామి, ఫిట్ సెక్రటరీ పేట్టం శ్రీనివాస్ , మధు, నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సంపినోల్లే సంతాప సభ నిర్వహించిన చందంగా బాల్క సుమన్ తీరు

**- అక్షరాలకు కులాల రంగులు పులిమింది గులాబీ కాదా? - 2600 మందిపై కేసులకు కారకుడు బాల్క సుమన్ - దశాబ్దం పాటు జర్నలిస్టులపై జరిగిన దాడులను కన్నెత్తైనా చూడని కథానాయకులకు నేడు కనువిప్పు కలిగిందా? - పార్టీ లబ్ది కోసం పాత్రికేయులను వాడుకోవడం నిర్లజ్జతనానికి నిదర్శనం**

**- యువ జర్నలిస్ట్, సామాజిక సేవకుడు చాట్లపల్లి అనిల్**



**మందమర్రి టౌన్, ఫిబ్రవరి25, సూర్య మేజర్ న్యూస్.**

కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు అనారోగ్యకరమైన సూచికగా హేయమైన చర్యలుగా పరిగణించాలని యువ జర్నలిస్ట్, సామాజిక సేవకుడు చాట్లపల్లి అనిల్ ఆదివారం మీడియా ద్వారా తన ఆవేదనను వ్యక్తం చేస్తూ ఆరోపించారు. ఇటీవల నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాల్క సుమన్ జర్నలిస్టులపై దాడిని ఉద్దేశించి మాట్లాడిన మాటలు సంపినోల్లే సంతాప సభ నిర్వహించిన చందంగా బాల్క సుమన్ తీరు ఉందని అన్నారు. దశాబ్దం పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అక్షరాలకు కులాల రంగులు పులిమి విభజిస్తూ పాలించే విభేదాలు సృష్టించి విష బీజాలు వేసిందని, గతంలో అధికారంలో ఉన్న నాయకులు నిజాలను నిర్భయంగా రాసే పాత్రికేయులపై నిర్బంధం సృష్టించి అల్లరిమూకలతో దాడులు జరిపింది దాష్టీకానికి పాల్పడింది పోలీసులతో బెదిరింపులు జరిపించింది నిజం కాదా అని ప్రశ్నించారు. చెన్నూర్ నియోజకవర్గంలో విద్యుత్ ఉద్యోగులపై బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు దాడి చేసినప్పుడు అయితేనేం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రహదారి నిర్మాణం కోసం చిరు వ్యాపారుల బ్రతుకులను ఛిద్రం చేసినప్పుడు బాధ్యతగల బాల్క సుమన్ ఏమయ్యారని ప్రశ్నించారు. దేశ అంతర్గత భద్రతకు మావోయిస్టులు పెను ప్రమాదంగా భావించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం గతంలో జరిగింది ఇప్పటికీ జరుగుతున్నాయి ఇది కాదనలేని మాటే. మరి దశాబ్ద కాలంలో తెలంగాణ రాష్ట్రంలో అర్బన్ మావోయిస్టులతో, మాజీ మావోయిస్టులతో బాల్క సుమన్ అంతర్గత ఒప్పందాలు చేసుకున్నట్లు సంక్షేమ పథకాల్లో వారికే పెద్దపీట వేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. సామాన్య ప్రజానీకానికి నిమిషం సమయం కేటాయించకపోవడం నిత్యం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, కార్యకర్తలు నాయకులను దాడులకు ప్రేరేపిస్తూ ఎన్నికలకు నెల ముందు అక్టోబర్ మాసంలో మందమర్రి కేంద్రంగా 'వంకర టింకర వార్తలు రాసే జర్నలిస్టులను సక్కగ చేయాలి నేను ఉన్నా ఏది అవసరమైతే అది చేయండి' అంటూ రెచ్చగొట్టేలా ప్రసంగాలు ఇవ్వడం ఏ రాజ్యాంగం నేర్పిందని అన్నారు. అన్ని హక్కులు అర్హతలు నైపుణ్యాలు ఉండి ఆకలితో అలమటించే నిరుపేద కార్యకర్తలు యువకులను సామాజిక మాధ్యమం పేరిట శిక్షణ తరగతులను పట్టణ, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించి ప్రజలను తప్పుదోవ పట్టించే విష సంస్కృతికి ఆధ్యం పోసింది, గులాబీ కార్యకర్తలపై ఇప్పటి వరకు నమోదైన కేసులకు బాల్క సుమన్ మాత్రమే కారకుడని అన్నారు. ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధిగా ప్రజలకు తెలియకుండా రహస్య సమావేశాలు నిర్వహించడం, అధికారిక సమావేశాలకు అక్షరానికి అనుమతి లేకుండా నిషేధిస్తూ అధికారం కోల్పోయిన పిదప అక్షరయోధుల పట్ల మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆవేదన చెందటం పార్టీ లబ్ది కోసం లేదా వ్యక్తిగత గుర్తింపు తప్ప మరొకటి కాదని ప్రజలు, పాత్రికేయులు ఆలోచన చేయాలని అన్నారు.

## వైభవంగా పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవం

**పెంబి, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని మందపల్లి గ్రామంలో ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవస్థానం నందు కళ్యాణ, జాతర మహోత్సవం వేడుకలను ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జాతర సందర్భంగా అగ్ని గుండాల నిర్వహణ, శ్రీ పెద్దమ్మ తల్లి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.కళ్యాణ మహోత్సవానికి పెంబి మండలంతో పాటు ఖానాపూర్, కడెం, మామడ అలాగే వివిధ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, మొక్కులు తీర్చుకున్నారు. అలాగే భక్తులు, వారి మొక్కులైన కేశ ఖండణ, తులా బారాలను మొక్కులను చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు అర్జున్న, విష్ణు, భోజన్న, ముదిరాజ్ యువ సైన్యం సభ్యులు, అలాగే ముదిరాజ్ సంఘం పెద్దలు ఉన్నారు.



# జర్నలిజంలో సుదీర్ఘ అనుభవానికి దక్కిన గౌరవం

**- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా కే శ్రీనివాస్ రెడ్డి నియామకం పై హర్షం**

**- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్**




**ఆసిఫాబాద్ ప్రతినిది 25 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

జర్నలిజం వృత్తిలో సుదీర్ఘ అనుభవం కలిగిన శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సముచిత స్థానం కల్పించి గౌరవించడం శుభపరిణామని టీయూడబ్ల్యూజే (ఐజెయూ) జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ హర్షం వ్యక్తం చేశారు. ఐజేయు యూనియన్ కు ప్రస్తుతం జాతీయ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న శ్రీనివాస్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. సౌమ్యుడు, నిగర్వి, నిరాడంబరుడు అయినటువంటి శ్రీనివాసరెడ్డి ప్రతి జర్నలిస్టు పిలిస్తే పలికే వ్యక్తిత్వం కలిగిన జర్నలిస్టు నాయకుడని, గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీడియా అకాడమీ చైర్మన్ గా చేసిన అనుభవాన్ని ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా నియమించడం జరిగిందన్నారు. ప్రతి జర్నలిస్టుల కష్టాలను ఎరిగిన నాయకుడిని చైర్మన్ గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదవశాత్తు కార్మికుడు మరణిస్తే

# కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా

**- ఏఐటీయూసి కృషి ఫలితంగానే సాధ్యం**

**- ఎస్సిడబ్ల్యూయు రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్.**



సింగరేణి కార్మికుడు ప్రమాదవశాత్తు గనిలో కానీ, ఏ విధంగా నైన మరణిస్తే కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సోమవారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో సింగరేణి యాజమాన్యంతో ఒప్పందం చేసుకొనుటకు అంగీకరించారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం శ్రీరాంపూర్ ఏరియా లోని ఎస్ఆర్పి 3గనిలో ప్రమాదం జరిగి నలుగురు కార్మికులు మరణిస్తే ఏఐటీయూసి ఆధ్వర్యంలో కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేయడం, ఏఐటియుసి నాయకత్వం పలు దఫాలుగా యాజమాన్యాన్ని, అన్ని బ్యాంకులను కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేయడంతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాత్రమే ప్రమాదవశాత్తు సింగరేణి కార్మికుడు చనిపోతే 70 లక్షల రూపాయలు ఇచ్చుటకు అంగీకరించారని, అదేవిధంగా ఆ కార్మికులకు 70 లక్షల రూపాయలు ఎక్స్రేషియా చెల్లించారని, అదేవిధంగా ఆసిఫాబాద్ లో సింగరేణి రెస్క్యూ సభ్యులు ఇద్దరు మరణిస్తే వారికి సైతం 70 లక్షల ఎక్స్ గ్రేసియా చెల్లించారని గుర్తు చేశారు. ఏఐటీయూసీ నాయకత్వం పలు దఫాలుగా బ్యాంక్ అధికారులతో చర్చించి, కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరడంతో నేడు కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించెందుకు యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా ఒప్పందం చేసుకుంటున్నారని, అదేవిధంగా ప్రతి సంవత్సరం 274 రూపాయలు అదనంగా చెల్లిస్తే మరో 30 లక్షలు చెల్లించుటకు యుబిఐ అంగీకరించిందని, మొత్తం ఒక కోటి 30 లక్షల రూపాయలు ఇచ్చుటకు అంగీకరించారని తెలిపారు. సింగరేణిలోని కార్మికులు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా(ఎస్బిఐ), హెచ్డిఎఫ్సి, గ్రామీణ బ్యాంక్ లో సైతం ఖాతాదారులుగా ఉన్నారని, ఆయా బ్యాంక్ అధికారులు సైతం యుబిఐ మాదిరిగా కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇచ్చుటకు అంగీకరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సింగరేణి కార్మికులు వారి ఎస్బిఐ, హెచ్డిఎఫ్సి, గ్రామీణ బ్యాంక్ లలోని వారి ఖాతాలను యుబిఐ బ్యాంకు కు బదిలీ చేసుకుంటారన్నారని తెలిపారు. మిగతా ఎస్బిఐ, హెచ్డిఎఫ్సి, గ్రామీణ బ్యాంక్ అధికారులు సైతం కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, వారు సైతం చెల్లించేలా ఏఐటియుసి పక్షాన కృషి చేస్తామన్నారు.

## బదిలీ పై వెళుతున్న సర్వే అధికారులకు ఘనంగా వీడ్కోలు



**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్.**

గత ఏడు సంవత్సరాలుగా కలిసి మెలిసి విధులు నిర్వహించిన తమ సర్వే అధికారులు బదిలీపై వెళుతున్న సందర్భంగా తోటి ఉద్యోగులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. సింగరేణి మందమర్రి ఏరియాలోని కేకే ఓసిపి నుండి బదిలీపై ఏరియా లోని కేకే 1గనికి వెళుతున్న సర్వే అధికారి పి ప్రభాకర్, శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి ఓసిపి కి వెళుతున్న సర్వే అధికారి ఎల్ సత్యనారాయణ లను ఆదివారం ఓసిపి సర్వే అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సర్వే సిబ్బంది వారిని శాలువతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓసిపి లో గత ఏడు సంవత్సరాలుగా విధులు నిర్వహించి, బదిలీపై ఇతర గనులకు వెళున్న ప్రభాకర్, సత్యనారాయణ లు చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓసిపి డివై ఎస్ఎస్ఓ వి ప్రకాష్, ఏ గ్రేడ్ సర్వేయర్లు సదానందం, రఫీక్, వివేక్, రత్నం రాజు, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్‌కి ముఖ్య అతిథిగా హాజరైన నాతరి స్వామి

**బెల్లంపల్లి టౌన్ ఫిబ్రవరి 25 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి మండల్ అంకుశం గ్రామంలో ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గం అధ్యక్షులు ముద్దం శివ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్లంపల్లి తాండూర్ మండల్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కి ముఖ్యఅతిథిగా హాజరై ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడిన టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్" నాతరీ




స్వామి ,కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ బెల్లంపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శంకురి శంకర్ మరియు 12 టీంలు యువకులు మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గంగాపూర్ జాతర



**రెబ్బెన, ఫిబ్రవరి 25,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని గంగాపూర్ శివారులోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో మూడు రోజులుగా కొనసాగుతున్న జాతర ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. మూడు రోజుల పాటు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం మూడో రోజు భక్తుల రద్దీ అంతగా లేనప్పటికీ జాతరలో వెలసిన దుకాణాల వద్ద కొంత సందడి కనిపించింది. ముఖ్యగా చివరి రోజు జాతరకు వచ్చిన భక్తులు ప్రసాదాలు, అలంకార సామగ్రి కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపారు. వ్యాపారులు సైతం జాతర ముగింపు సందర్భంగా ధరలను తగ్గించి విక్రయించారు. కాగా జాతర సంద ర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా స్థానిక మాజీ సర్పంచ్ వినోద మధునయ్యలతో పాటు ఆలయ కమిటీ చైర్మన్, ఈఓ,పర్యవేక్షించారు.స్థానిక ఎస్సై డి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## అఖిల భారత విద్యార్థుల సదస్సులో

# అదిలాబాద్ జిల్లా విద్యార్థి సంఘాల నాయకులు

**మంచిర్యాల,ఫిబ్రవరి25,సూర్య మేజర్ న్యూస్**



అఖిల భారత విద్యార్థుల సదస్సులు ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్‌లో నిర్వహించడం జగింది. ఈ సదస్సులో ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి సంఘాల కన్వీనర్ బి రాహుల్ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ విద్యా విధానాన్ని ఎన్ ఈ పి 2020ను రద్దు చేయాలి, ఉమ్మడి శాస్త్ర విద్యా విధానం అమలు చేయాలి, విశ్వవిద్యాలయాల్లో ఉన్న బోధన బోధనేతర ఖాళీలను భర్తీ చేయాలి,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయాలి, విద్యాయాలన్నిటిలో లింగ సామాజిక న్యాయం చేయాలి, ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం కోసం సహకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జేఏసీ కన్వీనర్ బి రాహుల్ విద్యార్థి సంఘాల నాయ,కులు అనసూయ, మమత,నవీన్‌కుమార్,సుజయ్,సత్యనారాయణ,సాయికుమార్,ఇఫ్తార్‌ఖాన్‌అశోక్‌తదితరులు పాల్గొన్నారు.